# దొంగల ముఠా అరెస్టు






15 తులాల బంగారం,
4 వాహనాల సీజ్
వివరాలు వెల్లడించిన సీపీ




బుధవారం। 04। జూన్। 2025 పేజీలు 6

# వెలుగులోకి అక్రమాలు..?



వెలుగులోకి.. అక్రమాలు?
రైస్ మిల్లులపై విజిలెన్స్ దాడులు...
ఆ మిలర్ల యాజమానుల పైరవీలు...
మిలర్ల నివేదిక గోప్యం...
రైతులకి తప్పని కడ్త కష్టం...
తీరు మార్చుకోవాల్సిందే కలెక్టర్ హెచ్చరిక...

(నిజామాబాద్ బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ జిల్లాలో రైస్ మిల్లులపై విజిలెన్స్ దాడులు జరిగాయి. గత మూడు రోజులుగా జరిగిన దాడులలో మిలర్ల పలు అక్రమాలు వెలుగు చూసినట్లు తెలిసింది. అంతకు ముందే రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ పలు రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అప్పటికే మిల్లర్లను హెచ్చరించారు. కానీ మిల్లర్లు పట్టించు కోలేదు. మరోపక్క రైతులు కడ్త పేరుతో చేస్తున్న మోసాలు, ధాన్యం దించుకోకుండా ఇబ్బందులకు గురి చేయడం లాంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ కు అటు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.

## దాడుల గోప్యం...

నిజామాబాద్ నగర చుట్టూ పక్కల ఉన్న బడా రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. అయితే ఆయా మిల్లులపై దాడులలో పలు అక్రమాలు జరిగినట్లు అధికారుల దృష్టికి వచ్చాయి. దానికి తోడు మిలింగ్ జరిగిన రైస్ దారి తప్పడం, ధాన్యం లెక్కలకు రైస్ లెక్కలకు పొంతన లేకపోవడం అసలు కిటుకు. వీటిపై లెక్కలు తీసిన అధికారులు నివేదికను గొప్యంగా ఉంచి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు అధికారులు చెపుతున్నారు. ఇదిలా ఉంటే రైస్ మిల్లుల లోపాలను కప్పి పుచ్చుకునేందుకు అప్పటికే పైరవీలు మొదలు అయినట్లు తెలుస్తోంది.

## ఫిర్యాదుల జోరు...

ముఖ్యంగా మిల్లర్లు రైతులు తీసుకు వచ్చిన ధాన్యంను పక్కదారి పట్టించడం, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని దించుకోక పోవడం, దించుకోవడానికి మిల్లర్లు కడ్త పేరుతో బస్తాకు 2 కిలోల కడ్త ఇస్తేనే దించుకుంటామని డిమాండ్ చేయడం, గత లేవిని ఎంత వరకు పెండింగులో ఉంది. దానికి సంబందించిన రైస్ పంపిణి విషయమై విజిలెన్స్ అధికారులు విచారణ చేసినట్లు తెలిసింది. అయితే అనూహ్యంగా జరిగిన దాడులతో మిల్లర్లు ఆతలాకుతళం అయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చుట్టూ పక్కల ఉన్న బడా రైస్ మిల్లర్లు మరింత ఇష్టరాజ్యాంగ వ్యవహారిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలైన సొసైటీ ల నుంచి వచ్చే ధాన్యానికి కూడా వంకలు పెడుతూ పర్శంటెజీల ప్రకారం 2 కిలోల నుంచి 4 కిలోల వరకు బస్తాకు తగ్గిస్తున్నారు. వినని రైతుల ట్రాక్కులను వెనక్కి పంపుతామని మిల్లర్లు చెపుతున్నారు. ఇదంతా బహిరంగాను రహస్యం అయినప్పటికీ అధికారులు సైతం తమకేమి పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారు. ఇలా రైతుల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో విజిలెన్స్ అధికారులు దాడులు చేయడం విశేషం.

## కలెక్టర్ హెచ్చరిక బేఖాతారు...

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ ఆదేశాలను రైస్ మిల్లర్లు భేఖాతరు చేస్తున్నారనే చెప్పాలి. ప్రతిసారి రైతులను ఇబ్బంది పెట్టొద్దని హెచ్చరించారు. ఏకంగా రైస్ మిల్లులను తనిఖీలు సైతం చేశారు. అయిన తీరు మారలేదు. కానీ అనూహ్యంగా విజిలెన్స్ దాడులు జరగడంతో అసలు తంతు బయట పడింది.






# సింధూర పూజలు

రామారెడ్డి జూన్ 03(ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం ఇసనపల్లి, రామారెడ్డి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. మంగళవారం సందర్భంగా స్వామివారికి పూలమాలతో అలంకరించి ఘనంగా సింధూర పూజలను నిర్వహించారు.అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడం జరిగింది. తదుపరి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈవో బుర్ల ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భరత్,భక్తులు ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ కేలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 03 : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. డిచ్పల్లి మండలం సుద్దులం, దర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే మెండోరా మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 32 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,

విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు



భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహశీల్దార్లు సతీష్ రెడ్డి, శాంత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

## అదనపు కలెక్టర్ అంకిత్

## అధికారులతో సమన్వయ సమావేశం



**నిజామాబాద్ కేలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 03 :** సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని, నిలువ నీరు ఉన్న చోట, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పీ.హెచ్.సీ ల నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల నమోదు వివరాలను తెప్పించుకుని, ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణ మందులను గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ బడులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున అప్రమత్తతో కూడిన చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అన్ని నివాస గృహాలు, సంస్థలలో వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించేలా చూడాలని, నిలువ నీటిని ఖాళీ చేయించి, దోమలు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నివాస గృహాలు, పరిసరాలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా రోజువారీగా శుభ్రం చేయించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ కోసం ప్రజలు రాపిడ్ టెస్టులు చేయించుకునేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ 9390653962 ను సంప్రదించవచ్చని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఉద్యోగులకు ఘన సన్మానం

నందిపేట్/నిజామాబాద్: కంఠం గ్రామంలో మంగళవరం ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పదవీ విరమణ చేసిన దారపు భూమన్న , జంగాం సత్యం లను గ్రామస్థులు, సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే, ఇటీవల వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించిన గ్రామానికి చెందిన ఐదుగురు యువతను అభినందించి సన్మానించారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తు చేసుకుంటూ, యువత తమ విజయాలను గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సంఘం నాయకులు కోరారు. పదవ తరగతి పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు శాలువా కప్పి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పెంట జలందర్ మాట్లాడుతూ ఉద్యోగాల్లోనూ, చదువుల్లోనూ కంఠం గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. భవిష్యత్తులో మరింత అభివృద్ధి కోసం ఉద్యోగస్తుల సంఘం తరఫున అన్ని రకాల సహకారాన్ని అందిస్తాం" అని వ్యాఖ్యానించారు.



# తాళ్ళ రాంపూర్ లో రెవెన్యూ సదస్సు

**ఏర్గట్ల, జూన్ 03(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని రైతులు తమ భూములకు సంబందించిన సమస్య లు ఉంటే రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ మల్లయ్య అన్నారు. మండలంలోని తాళ్ళ రాంపూర్ లో సిబ్బంది తో కలిసి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో మొత్తం డెబ్బై ఎనిమిది మంది రైతులు దరఖాస్తు లు చేసుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది రాకేష్, ఆర్ ఐ సదానంద్, కిరణ్, రాజు, సర్వేయర్, తదితరులు, పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

**(నిజామాబాద్ .)** గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఈ విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా, ప్రముఖ వస్త్ర సంస్థ రిలయన్స్ ట్రెండ్స్ వారి సత్కారాన్ని పొందారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శాలువాలు కప్పి, మెడల్స్ కట్టించి, గిఫ్ట్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల నుండి మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులు పాఠశాల పేరు గర్వంగా నిలిపారు. వారు ఇంకా ఉన్నత చదువులు చదివి తమ జీవితాలను వెలుగులోకి తేవాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, దేవన్న, అంజయ్యతో పాటు స్థానిక యువకుడు ప్రశాంత్ కూడా పాల్గొన్నారు. విద్యార్థుల తపన, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# రైతులకు విత్తనాల పంపిణీ



**ఏర్గట్ల జూన్ 03 :** మండల కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం- ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం, కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల రైతులకి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలం ఉత్పత్తి చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. సాయి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ... రైతులు ఈ నాణ్యమైన విత్తనాల్నిఉపయోగించుకోవాలని వచ్చే పంట కాలానికి తోటి రైతులకి ఈ విత్తనం అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. సాయి ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ లింగారెడ్డి, మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, ఏఇవో సాయి సచిన్, మనీషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్టు




**వివరాలు వెల్లడించిన సీపీ**

**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 3 :** 39 దొంగతనాలు పాల్పడిన 8 మంది తో కూడిన ఘరానా ముఠాను పోలీసులను అరెస్టు చేసారు. 15 తులాల బంగారం, 4 వాహనాల జప్తు చేసారు. నిజామాబాద్, 6టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల పలు హౌస్ బ్రేకింగ్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై దర్యాప్తును చేపట్టిన పోలీస్ అధికారులు, సంఘటనాస్థలాల్లో ఇటివలే ఏర్పాటు చేసిన సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి, ఆధారాలు సేకరించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ ఆమేర్ అనే వ్యక్తిపై అనుమానం కలిగి, అతన్ని పట్టుకోవడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం మహమ్మద్ ఆమేర్‌ను అదుపులోకి తీసుకోని విచారించగా, అతను మొదట్లో చిన్న చిన్న దొంగతనాలు చేసుకుంటు జీవించేవాడు. అలా దొంగతనాలు చేసే క్రమంలో అతనికి మహ్మాద్ అబ్దుల్ ఆసిఫ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తరువాత మహ్మాద్ అబ్దుల్ ఆసిఫ్ తనకు పరిచయం ఉన్న వసీం, సోహైల్, జావీద్ ఖాన్, రియాజ్, అలీ, ఆసిఫ్ ఖాన్ లను అమెర్ కు పరిచయం చేసినాడు. వీరందరూ కూడా గతం లో నేరాలకు పల్పడినవారే. వీరు ఒకే సమూహంగా ఏర్పడి, పక్కా ప్రణాళికతో దొంగతనాలు చేద్దాం అని అనుకున్నారు. అందులో భాగంగా వారు నిజామాబాద్ 5టౌన్, 6టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ఆటో నగర్, ధర్మపురి హిల్స్, పెయింటర్ కాలనీ, డ్రైవర్ కాలనీ, అక్బర్ నగర్ కాలనీ, శాంతి నగర్ లలో సుమారుగా (24) హౌస్ బ్రేకింగ్ దొంగతనాలు చేసాము అని ఒప్పుకున్నాడు. దీనితో పోలీస్ వారు వీరందరినీ అదుపులోనికి తీసుకోని విచారించగా వారు చేసిన నేరాలను ఒప్పుకున్నారు. ఇలా దొంగతనంలో దొంగిలించిన బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను వారు షేక్ వసిం ను ఇచ్చేవారు. అప్పుడు షేక్ వసిం అలా దొంగలించిన బంగారు ఆభరణాలను తనకు పరిచయం ఉన్న మోహన్ %=/శీ% మల్కాపూర్ అనే అతనికి అమ్మేవాడు. మోహన్ అట్టి వస్తువులను తక్కువ ధరకు తీసుకోని దానికి బదులుగా నగదు ఇచ్చేవాడు. అల వచ్చిన నగదును వారు అందరు కలిసి పంచుకునేవారు. ఇవే కాకుండా ఈ ముఠా హైదరాబాద్ శివర్లోని షాపూర్, జీడిమెట్ల పరిసర ప్రాంతాలలో 15 ఆటోలను కూడా దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. హైదరాబాద్ శాపూర్ కు చెందిన మహమ్మద్ హామీర్ (32), హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ అసిఫ్ (33) నిజామాబాద్ ధర్మపురి హిల్స్ లో ఉంటున్నాడు. నిజామాబాద్ ఆటోనగర్ కు చెందిన షైక్ వాశిమ్ (28), నిజామాబాద్ ధర్మపురి హిల్స్ కు చెందిన సయ్యద్ రియాజ్ (24), నిజామాబాద్ డ్రైవర్స్ కాలానికి చెందిన జావీద్ ఖాన్ (39), ఆటోనగర్ నిజామాబాదుకు చెందిన షేక్ షాయల్ (26), ఏం డి ఆశీఫ్ (28), మల్కాపూర్ తాండా నిజామాబాద్ కు చెందిన మాలోత్ మోహన్ (55), అలీ అండ్ బాబు, సచిన్ లు పరారిలో ఉన్నారు. ఇందులో ఉన్న నేరస్తుల అందరు గతం లో అనేక నేరాలు చేసి చాలాసార్లు జైలు కు వెళ్లి వచ్చినారు. షేక్ వసిం 8 కేసులలో నిందితుడిగా ఉన్నాడు, ఇతను నిజామాబాదు, హైదరాబాద్ నగరాలలో దొంగతనాలు చేసినాడు. ఇతని పై గతంలో హైదరాబాద్ లోని మీర్పేట్ పోలీస్ పిడి యాక్టు కూడా వేసినారు. షేక్ సోహైల్ ఏ %జష్ట్రుతీజూఘ్ను రాశీష్ట్రుఅశ్రీ% గతంలో 7 కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఇతను నిజామాబాదు నగరంలో దొంగతనాలు చేసినాడు. మహమ్మద్ అమెర్ 21 కేసులలో నిందితుడిగా ఉన్నాడు, ఇతను నిజామాబాదు, నిర్మల్, కామారెడ్డి, హైదరాబాద్ నగరాలలో దొంగతనాలు చేసినాడు. మహమ్మద్ అబ్దుల్ ఆసిఫ్ 10 కేసులలో నిందితుడిగా ఉన్నాడు, ఇతను నిజామాబాదు మరియు హైదరాబాద్ నగరాలలో దొంగతనాలు చేసినాడు. జావీద్ ఖాన్ 5 కేసులలో నిందితుడిగా ఉన్నాడు, ఇతను నిజామాబాదు లోని పలు కాలనీ లలో దొంగతనాలు చేసినాడు. మోహన్ 3 గాంజా కేసులలో నిందితుడిగా ఉన్నాడు. వీరితో పాటు దొంగతనలలో పాల్గొన్న ఇంకా ముగ్గురు నిందితులు పరారిలో ఉన్నారు. పై నిందితుల పైన %హావష 111 దీచీూ (రాతీష్ట్రుఅఅఓవస జతీఅఎవ%) మరియు ఇతర సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి జుడీష్యల్ రేమండ్ కి తరలించడం జరుగుతుంది. నిందితుల వద్ద నుండి 15 తులాల బంగారం, షిఫ్ట్ కారు, మూడు బైక్ లను స్వాదినం చేసుకున్నారు. కేసు దర్యాప్తు లో కీలక పాత్ర పోషించిన పోలీసులను సీపీ సాయి చైతన్య అభినందించారు.



## నిరుపేదలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి

**. కాంగ్రేస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్.**

**రెంజల్, జూన్ 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని వీరన్న గుట్ట తాండ గ్రామానికి చెందిన లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్న గుట్ట తండా గ్రామానికి చెందిన లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన అరవై వేల రూపాయల చెక్కును బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దిన్,వీరన్నగుట్ట తాండ మాజీ సర్పంచ్ గణేష్, కంఠం గంగారాం, రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.




## భూభారతి చట్టం ద్వారా పకడ్బందీగా మ్యూటేషన్

**. గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు**

**. భూ రికార్డుల సవరణ**

**రెంజల్, జూన్ 03(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని సాటాపూర్ రైతువేదిక ఆవరణలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రెంజల్ మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరించుకునే విధముగా వెసులుబాటు కల్పించారని గుర్తు చేశారు. రైతులు భూభారత్ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు భూ సమస్యలపై సందేహాలు, సమస్యలు, పట్టాదారు పాసుబుక్కులో కులము, సర్వే నెంబరు, భూమి వివరాలు, తప్పులు దొర్లిన అసైన్మెంట్ భూములు, సాదాబైనామును వెంటనే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టం ద్వారా పరిష్కరించబడుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులు నాలుగవ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీల, 5వ తేదీ మండల ప్రజా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల, ఆరవ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం కందకుర్తి,. 9వ తేదీ గ్రామపంచాయతీ తాడ్ బిలోలి, పదవ తేదీ మండల ప్రజా పరిషత్ పాఠశాల బాగేపల్లి, 11వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనేపల్లి, 12వ తేదీ మండల ప్రజా పరిషత్ పాఠశాల కల్యాపూర్, 13వ తేదీ రైతు వేదిక రెంజల్, 16 వ తేదీ రైతు వేదిక ధూపల్లి, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్ , రాజు, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**17 సంవత్సరాల తర్వాత కలయిక**

**ఆర్మూర్ జూన్ 3 ఆర్ సి( ప్రజాజ్యోతి) జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం 2007.2008 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.విద్యార్థి దశలో వ్యవహరించిన తిరు ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధను నెమరు వేసుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని సందడి చేశారు. అనంతరం అందరూ కలిసి సంక్షిప్త భోజనాలు చేశారు. విద్యార్థులు గురువు లను శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,గంగాధర్, కాంతారావు , శ్రీనివాస్ , సురేష్, రాజేందర్ , సాగర్ , నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.**



## మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు

**నిందితుడు పట్టివేత**

**అపరిచిత వ్యక్తి మాయమాటలు నమ్మితే ప్రాణమే పోయింది**

**షాపూర్ మహిళను మాయమాటలతో తీసుకెళ్లి హత్య చేసిన గంగాధర్ అరెస్ట్**



**నిజామాబాద్/నందిపేట,:** నందిపేట మండలం షాపూర్ గ్రామానికి చెందిన సాద సుమలత (42) హత్య కేసును పోలీసులు ఛేదించారు. మే 26న జరిగిన ఈ ఘటనపై మృతిరాలు కుమారుడు సాదా సంజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కేసును ఆర్మూర్ రూరల్ సీఐ కే. శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు మంగళవారం నిందితుడిని అరెస్టు చేయడంలో విజయం సాధించాయి. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి:

ఆర్మూర్ రూరల్ సి ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు గొల్ల పెద్ద గంగాధర్ (46) ఆలూరు గ్రామానికి చెందినవాడు. మే 26వ తేదీన నందిపేటలో సుమలతతో పరిచయం ఏర్పరచుకున్న గంగాధర్, మాయమాటలు చెప్పి ఆమెను బైక్‌పై ఐలాపూర్ శివారులోని ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. అక్కడ మాటామాటా పెరిగి గొడవ జరిగింది. తత్ఫలితంగా గంగాధర్ తన టవల్‌తో ఆమె మెడ చుట్టి ఉరి వేసి హత్య చేశాడు.

**పట్టుబడిన నిందితుడు ఆధారాల స్వాధీనం:**

మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో చిట్టాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద పోలీసులు గంగాధర్‌ను అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన బైక్, టవల్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విచారణలో తన నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు.

**పోలీసుల కృషికి అధికారులు ప్రశంసలు:**

ఈ కేసును వేగంగా ఛేదించిన రూరల్ సీఐ కే. శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ ఎం. చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుళ్లు సుదర్శన్, అనిల్, అంబర్ సింగ్‌లను ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. గతంలో బాల్కొండ మండలంలో ఓ కాంపౌండర్ హత్య కేసును రెండు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ శ్రీధర్ రెడ్డి, తాజా కేసులోనూ తన దర్యాప్తు నైపుణ్యాన్ని మరొకసారి నిరూపించుకున్నారు.



## నిరుపేదల జీవితాలలో వెలుగులు

**. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**

**. మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్**

**రెంజల్, జూన్ 03(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు సొంత నివాసాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకువచ్చిందని మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలు కిసాన్ తాండ, వీరన్న గుట్ట తండా, వీరన్న గుట్ట,గ్రామాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ లబ్ధిదారులు ఇండ్లను తొందరగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేరు రాని వారు నిరాశ పడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్,ఎంపీవో రఫీక్, మండల నాయకులు, జావిదోద్దిన్, ధనుంజయ్,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.




## యోగాతో ఆరోగ్యం

**ప్రశిక్షకులుశ్రీనివాస్ గౌడ్**

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 03** నిత్యం యోగాచేసి,రోగరహితంగా జీవించాలనిఆయుష్మాన్, ప్రభుత్వ యునాని వైద్యశాల యోగాశిక్షకులు శ్రీనివాసగౌడ్అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆయుష్ విభాగం డైరెక్టర్ ఆదేశాలమేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు నిర్వహిస్తున్నారు. మంగళవారం బాన్సువాడలో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాన్స్వాడ మాత శిశు ఆసుపత్రిలోనర్సింగ్ కళాశాల విద్యార్థులతోప్రత్యేకకార్యక్రమంచేపట్టారు.విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాగురించి ప్రజలందరికీ తెలియజేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు.నేటి రోజున ఆధునిక సౌకర్యాలకు అలవాటు పడి శరీర కదలికలను తగ్గించుకొని పలు రుగ్మతల బారినపడి శక్తి హీనంగా తయారవుతున్నారన్నారు. ఆరోగ్యవంతమైనజీవితాన్నిగడపలేకపోతున్నారన్నారు.ప్రతినిత్యం నడకవల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. గుండెకు మంచిరక్తప్రసరణ, శక్తిని పెంపొందించు కొనడం జరుగుతుందన్నారు. సోమరితనం, స్థూలకాయం, మధుమేహం వంటి రకరకాల అనారోగ్యసమస్యల నుంచి బయట పడవచ్చన్నారు. యోగఆసనాలు, ప్రాణాయమం, ధ్యానం, సాధన శరీరానికి మనస్సుకు దివ్యమైన ఔషధంగా పనిచేస్తుందన్నారు. ప్రతినిత్యం యోగం చేయండి రోగ రహితంగా జీవించండి అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు సంక్షేమం

**వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్**



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 3 :** నిజామాబాద్ జిల్లా అర్బన్ నియోజకవర్గంలోని సిఎస్ఐ గ్రౌండ్ లో నిర్వహించబడిన భూభారతి కొత్త చట్టం గురించి అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం రైతులందరికీ భూభారతి గురించి అవగాహన కల్పించాలని సూచించారని అన్నారు. భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణకు కోసం భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఏప్రిల్ 14న 2025 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ తెలంగాణ భూ పరిపాలనలోని ధరణి స్థానంలో కొత్తగా ఆర్.ఓ.ఆర్ చట్టం భూభారతి పోర్టల్-2025 ను గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ భూభారతి చట్టం వలన రైతులకు ఇబ్బంది కలగకుండా దీనివలన చాలా ప్రయోజనాలు ఉన్నాయి అని అన్నారు. భూధార్ అంటే ప్రతి మనిషికి ఆధార్ కార్డు అలాగా ప్రతి భూకమతానికి ప్రత్యేక సంఖ్యతో కూడిన భూదార్ సేవలు అందుబాటులో ఉంటాయి. గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు, చట్టబద్ధ హక్కుల నమోదు, సాదా బైనమాల క్రమబద్ధీకరణ, పగడ్బందీగా మ్యుటేషన్, భూ రికార్డుల సవరణ, భూ హక్కుల కల్పన ఇలా చాలా ప్రయోజనాలు ఉన్నాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్త్ ఎమ్మార్వో విజయకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోగికి పునర్జన్మ



**ప్రెస్టేజ్ హాస్పిటల్ వైద్యుల అరుదైన ఘనత**

**ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు**

**వైద్యుల రుణం తీర్చుకోలేనిది**



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 3 :** ప్రెస్టేజ్ ఆసుపత్రి లో రోగికి పునర్జన్మం ప్రసాదించారు. మంగళవారం ప్రెస్టేజ్ ఆసుపత్రిలో ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ ప్రతిమ రాజ్, నెఫ్రాలజీ వైద్యులు మోసిన్ లు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు వెల్లడించారు. ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన నవీన్ (35) శరీరంలోని ప్రధానమైన అవయవాలైన కిడ్నీ, లివరు, ఊపిరితిత్తులు, గుండె, నాడీ వ్యవస్థ పనిచేయకపోవడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. కుటుంబానికి తానే బరువు బాధ్యతలు నిర్వర్తించే ఇంటి పెద్దమనిషి ఒకేసారి చావు బతుకుల వైపు పరుగులు తీస్తుండగా, చివరి నిమిషంలో కుటుంబ సభ్యులు ప్రెస్టేజ్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రెస్టేజ్ ఆసుపత్రి వైద్యులు రోగి చికిత్స పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపి వైద్య పరంగా ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యం అందించారు. వైద్యులు అందించిన సేవల పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. లక్షల ఒకరికి మాత్రమే నరాల బలహీనతకు సంబంధించిన గులియం బ్యారీ సింగ్రోమ్ అనే వ్యాధి సోకుతుందని నవీన్ అనే పేషెంట్ కు సోకడం విచారకరమని వైద్యులు వాపోయారు. తో పాటు గుండె కిడ్నీ నరాల బలహీనత వంటి ప్రధానమైన అవయవాలతో బాధపడుతున్న నవీన్ ను మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. డయాలసిస్తో కిడ్నీ ఫంక్షనింగ్ చేయడంతో పాటు నరాల బలహీనత, హార్ట్ ,కిడ్నీ, లివర్ ఫంక్షన్ ను మెరుగుపరచామని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో పూర్తి ఆరోగ్యంతో ఈరోజు సాయంత్రం డిశ్చార్జ్ చేయడం జరిగిందని ప్రతిమ రాజ్ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు వినోద్ డైరెక్టర్ కైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బిక్కనూర్ తహశీల్దార్‌గా సునీత బాధ్యతల స్వీకరణ

**రాజంపేట (బిక్కనూర్) జూన్ 3 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ కొత్త తహశీల్దార్‌గా సునీత, బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు (డీఏవో)గా పనిచేసిన ఆమె బిక్కనూర్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా, న్యాయంగా సేవలు అందిస్తానని అన్నారు.



## స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం...





**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 3.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని,నేటి అన్నప్రసాదాని కి దాతగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముందుకు రావడం జరిగిందని, వారికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలుట్ ఏర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్,డాక్టర్ బాలు,సిద్ధంశెట్టి శ్రీనివాస్,సంతోష్,వినోద్,స్వరూప లు పాల్గొనడం జరిగింది.



## క్రీడా భవనం భూమి పూజ

### మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి జూన్ 3 (ప్రజా జ్యోతి) క్రీడా భవనం భూమి పూజ జిల్లా కేంద్రంలో కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ. అసోసియేషన్ సొంత భవన కళ నెరవేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం: ఎమ్మెల్యే

**ఈత సరదా కోసం వెళ్లి ప్రాణాలను బలి చేసుకున్న ముగ్గురు పిల్లలు**

**16 గంటల పాటు  పోలీసులు రెస్క్యూటీం శ్రమించి మృతదేహాలు బయటకు..**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**కన్నీటిపరమైన గ్రామాలు**

**ఎల్లారెడ్డి జూన్ 3 (ప్రజా జ్యోతి)** నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో పడి ముగ్గురు పిల్లలు చనిపోవడం చాలా బాధాకరమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు  కంటతడి పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులను అప్రమత్తం చేసి  నీటిలో మునిగిన విద్యార్థులను బయటకు తీయించారు. ఈత సరదా ముగ్గురు ముగ్గురు యువకులు ప్రాణాలను బలిగింది. నిజాంసాగర్? ప్రాజెక్ట్ బ్యాక్? వాటర్? వద్ద సోమవారం సాయంత్రం ముగ్గురు గల్లంతైన విషయం తెలిసిందే. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం మృతదేహాలు లభ్యమయ్యాయి. 16 గంటల పాటు పోలీసులు రెస్క్యూటీం గజ ఈతగాళ్లు కలిసి శ్రమించి వారి మృతదేహాలను బయటకు తీశారు. బొగ్గుగుడిసెకు చెందిన మధుకర్? గౌడ్?(18), తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన ఐతే నవీన్?(21), సోమార్?పేట్?కు చెందిన బెస్త హర్షవర్ధన్?(17)లు మరికొందరు యువకులతో కలిసి సోమార్?పేట్? సమీపంలో క్రికెట్? ఆడేందుకు వెళ్లారు. అనంతరం యువకులంతా నిజాంసాగర్? బ్యాక్? వాటర్?లో స్నానం చేసేందుకు నీటిలో దిగారు.అయితే అందులో ముగ్గురు యువకులు మధుకర్? గౌడ్?, నవీన్?, హర్షవర్ధన్? మాత్రం నీళ్లలో గల్లంతయ్యారు. దీంతో మిగతావారు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్లతో సోమవారం అర్ధరాత్రి వరకు వెతికించారు. మంగళవారం ఉదయం ఒకరి మృతదేహం లభ్యం కాగా.. మధ్యాహ్నానికి మిగతా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను చూసి వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. బాధిత కుటుంబాలను కాంగ్రెస్? నాయకులు కురుమ సాయిబాబా, విద్యాసాగర్?, సామెల్?, శ్రీనివాస్?రెడ్డి, ప్రశాంత్?గౌడ్?, తిరుపతి, ననుగొండ శ్రీనివాసులు ఓదార్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాన్సువాడ రూరల్ సీఐ రాజేశ్? తెలిపారు.

క్రికెట్ ఆడి అనంతరం శవాలుగా తెలి



సోమార్పేట్ గ్రామానికి చెందిన బెస్త  రాజలింగం ఎల్లవ్వ  ఒకానొక కొడుకు హర్షవర్ధన్ ఎంతో అల్లాడి ముద్దుగా పెంచుకొని  ఎంతో ఆశలతో పెంచుతూ చెప్పరాని లోకానికి  వెళ్లిపోయాడు అంటూ కుటుంబ సభ్యులు  గుండె నిండా ఏడ్చారు. హర్షవర్ధన్ నిజామాబాద్ జిల్లా బోధనలో  ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేశారు. తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన సామెల్ సాయవ్వ కుమారుడు నవీన్  మెకానిక్ పని చేస్తున్నాడు. నిజం సాగర్ మండలం నర్సింగ్ రావు పల్లి  గ్రామానికి చెందిన కిషన్ గౌడ్ లత  కుమారుడు మధుకర్ గౌడ్ ఎల్లారెడ్డి ఓ ప్రైవేట్ స్కూల్లో  9వ తరగతి చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడి సాయంత్రం నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వద్ద ఈత కోసం వెళ్లి గల్లంతయ్యారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నిజాంసాగర్? బ్యాక్?వాటర్ లో ఈతకు వెళ్లి మృతి చెందిన ముగ్గురు యువకుల కుటుంబాలను ఎమ్మెల్యే మదన్?మోహన్  పరామర్శించారు. యువకుల మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబసభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేతికి అందివచ్చిన కొడుకులు అకాల మరణం చెందడం తల్లిదండ్రులకు గుండెకోతేనన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు



జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్?కు సూచించారు.

### మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్

బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్? పరామర్శించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఘటనా జరిగిన ప్రదేశంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని వారిపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నిర్వహించి త్వరగా మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించాలని ఆయన అధికారులకు సూచించారు.







# రెవెన్యూ అధికారులూ.. జర జాగ్రత్త !

**పట్టాదారి పాస్ పుస్తకాల మంజూరు విషయంలో..!**

**ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలి..!**

**తప్పు చేసిన ప్రతి ప్రభుత్వాధికారి పై క్రిమినల్ చర్యలు..!**

**సెక్షన్ 197 సి ఆర్ పి ప్రకారం..?**



**రామారెడ్డి జూన్ 03 (ప్రజా జ్యోతి)** మీ భూమిని మీకు తెలువకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు.రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు విషయంలో ఒక్కరి భూమి మరొక్కరి 1బి ఆడంగల్ మంజూరు చేస్తే ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు ఆర్ ఓ ఆర్ చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ కి అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి) మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు క్రిమిల్ అప్పీల్ నెం 1837/2019 కింద శిక్ష అర్హులు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు పై అధికారుల అనుమతి అవసరం ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది.అందుకే ముందుగా ప్రతి రెవెన్యూ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలని మేధావి వర్గం భావిస్తుంది.

## ఆటోలో పశుమాంసం తరలింపు

### పట్టుకున్న గ్రామస్థులు ..

### పోలీసులకు అప్పగింత



**నాగిరెడ్డిపేట్,జూన్02(ప్రజాజ్యోతి):** ఆటోలో పశుమాంసం తరలిస్తుండగా పోచారం గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.గ్రామస్థులు వివరాల ప్రకారం జిల్లా సరిహద్దు గ్రామం అయినా పోచారం వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతి వాహనంను క్షుణంగా తనిఖీ చేస్తుండడంతో మంగళవారం ఉదయం పోచారం గ్రామంలోని హనుమాన్ మందిరం నుంచి పోచారం ప్రధాన కాలువకు వెళ్లే దారిలో ఆటోలో పశు మాంసం తరలిస్తుండడంతో గ్రామస్థులు పట్టుకున్నారు.పశువులను తరలించకుండా మండల కేంద్రంలోని పశువులను వదించి ఆటోలో వివిధ ప్రాంతాలకు,రవాణా చేస్తున్నారని ప్రధాన రహదారిలో చెక్ పోస్ట్ ఉండడంతో అడ్డదారిలో తరలిస్తు పట్టుబడ్డారని పట్టు బడ్డ ఆటోను పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్థులు తెలిపారు.



## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**-తహశీల్దార్ శ్రీనివాస్ రావు**

నాగిరెడ్డిపేట్,జూన్03(ప్రజాజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ శ్రీనివాస్ రావు అన్నారు.మంగళవారం మండలంలోని అచ్చాయిపల్లి,రామక్కపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో ఎక్కువగా సాదా బైనామాలు పౌతి విరాసత్,అసైన్డ్ భూముల పై దరఖాస్తులు వచ్చాయని రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 30 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్,ఆర్ఐ,మహమ్మద్,సీనియర్ అసిస్టెంట్లు ప్రదీప్,సాయులు,సుగుణ,సాయికుమార్,సాయులు,లక్ష్మణ్,రవి,అఖిల్ గౌడ్, పాల్గొన్నారు.




## 6 లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 3.** కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిధిలో ఆరు లక్షల రూపాయల విలువ చేసే గంజాయిని సాధించినట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కుమార్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా (ప్రొహిబిషన్) ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి కామారెడ్డి జల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ బి. హన్మంతరావు ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారం తో సంబాల్ పూర్ నుండి నాందేడు వెళ్ళు నాగవల్లిఎక్స్ప్రెస్ తనికిల్ నిర్వహించగా ఒక అనుమానస్పదమైన బ్యాగులో సుమారు (12) పన్నెండు కిలోల ఎండు గంటాయి లభించినది అని కామారెడ్డి ఎక్సైజ్ సీఐ. సంపత్ తెలిపారు. నిందితులు కోసం గాలింపు కొనసాగుతుందని, గంజాయి కానీ ఇతర మత్తు పదార్థాలు కానీ అమ్మిన రవాణా చేసిన, సేవించిన ఎన్సీపీఎస్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై. ఏం. విక్రమ్ కుమార్, కామారెడ్డి ఆర్పిఎఫ్ ఎస్ఐ . వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ రవీంద్ర బాబు, సిబ్బంది దేవకుమార్, ఎం.కె. ఆవార్, నరేష్ నాడీ, శ్రీరాగ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

**ఎల్లారెడ్డి జూన్ 3(ప్రజా జ్యోతి):** రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, డీలరు నుంచి రశీదును తప్పక తీసుకోవాలి మండల వ్యవసాయ అధికారి నదీముద్దీన్ రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మీసన్ పల్లి గ్రామంలోని రైతువేదికలో ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే అవగహన నిర్వహించారు. వ్యవసాయ శాఖ నుంచి అనుమతి పొందిన డీలర్లు, దుకాణాల యజమానుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన తర్వా త రశీదు తీసుకోవాలన్నారు. విత్తనాలు విత్తిన తర్వా త ప్యాకెట్లను భద్రపర్చాలని సూచించారు. నాలుగు నెలల తర్వాత విత్తనాల వల్ల పంట దిగబడి రాకపోతే సంబంధిత డీలరుపై చర్యలు తీసుకుంటామని అ న్నారు. లూజు విత్తనాలను కొనుగోలు చేయొద్దని సూచించారు. ఎవరైనా లూజు విత్తనాలను, నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తుంటే వారి సమాచారం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, ముకీద్, సతీష్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తగిలి క్యాజువల్ లేబర్‌కు తీవ్ర గాయాలు

**నాగిరెడ్డిపేట్,జూన్03(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ సబ్ స్టేషన్ పరిధిలోని వెంకంపల్లి గ్రామా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గోపాల్ పెట్ గ్రామానికి చెందిన బోయిని యాదగిరి ఏబీ స్విచ్ సరిచేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలపాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.మండలంలోని తాండూర్ సబ్ స్టేషన్ పరిధిలోని వెంకంపల్లి గ్రామంలో ఎస్ఎస్-2 ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో గ్రామస్థులు లైన్మెన్ మన్సుర్ కుసమాచారం అందించారు దింతో లైన్మెన్ మన్సుర్ క్యాజువల్ లేబర్ యాదగిరిచే ట్రాన్స్ఫర్ మరమ్మత్తులు చేయాలనీ సూచించారు.దింతో లైన్ మెన్ మన్సూర్ వెంకంపల్లి ఫీడర్ కు ఎల్సీ ఇవ్వాల్సిందిగా తాండూర్ సబ్ స్టేషన్ ఆపరేటర్ రవిని కొరారు.కాగా ఆపరేటర్ రవి వెంకంపల్లి గ్రామానికి కాకుండా ధర్మారెడ్డి గ్రామానికి ఎల్సీ ఇవ్వడంతో ఈ విషయం తెలియని యాదగిరి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబీ స్విచ్ మరమ్మత్తు పనులు చేపడుతుండంతో విద్యుత్ సరఫరా జరిగి షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డట్టు స్థానికులు తెలిపారు.తీవ్రంగా గాయపడిన యాదగిరిని గ్రామస్థులు వెంటనే చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స తరలించగా,మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు.

